పాఠకులపై
సినిమా రంజని
సమ్మోహనాస్త్రం!!
త్వరలో నే దూసుకు వస్తోంది!

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment — హైదరాబాద్ - శనివారం - 6-9-1986 - సంపుటం: 73 - సంచిక 154 - పుటలు: 8 - వెల: 70 పైసలు - ★ HYDERABAD EDITION

అమృతాంజన్
స్ట్రాంగ్ పెయిన్ బామ్

రిజర్వేషన్ హెచ్చింపు చెల్లదు: హైకోర్టు తీర్పు

ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం; ఆదాయ పరిమితి కూడా రద్దు

(ఆంధ్రపత్రిక లీగల్‌కరస్పాండెంట్) హైదరాబాదు, సెప్టెంబర్ 5 :

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్‌లను 25 నుంచి 44 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును రాష్ట్ర హైకోర్టు నేడు కొట్టివేసింది. వె. బ. త. వారికి విధించిన ఆదాయ పరిమితిని కూడా హైకోర్టు రద్దు చేసింది. అయితే షెడ్యూల్డు తరగతులకు, షెడ్యూల్డు జాతులకు పెంచిన రిజర్వేషన్‌లు సక్రమమే అని కోర్టు తెలిపింది.

మురళీధరరావు కమీషన్ మరో 9 కులాలను వె. బ. త.లలో చేర్చడంలో తన పరిధిని అతిక్రమించిందని కూడా కోర్టు పేర్కొంది. ఈ నివేదికపై సమగ్రమైన పరిశీలనలేకుండా, తిరుపతి బి. సి. సభను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాన్ని తీసుకున్నదని కోర్టు ప్రభుత్వాన్ని అభిశంసించింది.

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల కోటాని 25 నుండి 44 శాతానికి పెంచడానికి వీలు కల్పించే ప్రభుత్వ ఉత్తర్వులోని 13,14,15,18 నిబంధనలు రాష్ట్ర హైకోర్టుకు చెందిన ధర్మాసనం నేడు కొట్టివేసింది.

వెనుకబడిన తరగతుల వారిలో రిజర్వేషన్ పదుపాయాలు పొందడానికి రు.12 వేల ఆదాయపు పరిమితినిఅంగీగా విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనను కూడా కోర్టు కొట్టివేసింది.

గత జూలై 15వ తేదీన 166వ నంబరతో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని 13,14.15.18 నిబంధనలు రాజ్యాంగంలోని 15,16 అధికరణలను ఉల్లంఘించేవిగా ఉన్నందువల్ల వాటిని కొట్టివేసినట్లు ధర్మాసనం పేర్కొన్నది.

రిజర్వేషన్లకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వును సవాలుచేస్తూ దాఖలయిన పలు రిట్ దరఖాస్తులపై హైకోర్టుకు చెందిన ధర్మాసనం క్షుణ్ణంగా విచారణ జరిపిన అనంతరం ఈ తీర్పు చెప్పింది. ఈ ధర్మాసనంలో న్యాయమూర్తులుగా శ్రీయుతులు బి.పి.జీవన్‌రెడ్డి పై.వి.ఆంజనేయులు కె.రామస్వామి వ్యవహరించారు.

అయితే షెడ్యూల్డు తెగలకు 14 నుండి 15 కు, షెడ్యూల్డు తెగలకు 4 నుండి 6కు రిజర్వేషన్లకోటాను పెంచుతూ ప్రభుత్వం 167వ నంబరుతో అదేరోజున జారీ చేసిన ఉత్తర్వు మాత్రం చెల్లుతుందని కోర్టు స్పష్టం చేసింది.

ప్రభుత్వ ఉత్తర్వులోని 13,14.15,18 నిబంధనలను కొట్టివేయడం వల్ల నెల్లూరు 1970వ నం 1793 నంబరుతో జారీచేసిన ఉత్తర్వులు కాని, దానిని పొడిగిస్తూ 1979-లో. 136వ నంబరుతో జారీచేసిన ఉత్తర్వులు కాని ఎటువంటి ఆటంకం ఎర్పడదని కోర్టు స్పష్టం చేసింది.

గత జూలై 15వ తేదీన వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన 166వ నంబరు ఉత్తర్వులో 13, 14, 15, 18 నిబంధనలు మినహా మిగిలిన భాగమంతా చెల్లుతుందని కోర్టు పేర్కొన్నది.

వెనుకబడిన తరగతులలో ప్రతికులానికి సంబంధించి భర్తీకాకుండా మిగిలిన ఉద్యోగాల ఖాళీలను అలాగే కొనసాగించే విషయాన్ని తెలిపే 17వ నిబంధనకు తగిన విధంగా సవరించినపక్షంలో అదికూడా చెల్లుబాటవుతుందని కోర్టు తెలిపింది.

వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు ఎంతమేరకు పెంచాలనే అంశంపైనా మురళీధరరావు కమీషన్ తన విచారణాధికార పరిధిని అతిక్రమించిందని కోర్టు అభిప్రాయపడింది. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని ఈ కారణంపై తోసిపుచ్చవీలులేదని స్పష్టంచేసింది. అలాగే కమీషన్ నివేదికను ఆరునెలల్లో శాసనసభకు సమర్పించాలనే నిర్బంధం ఏమీలేదని అది సూచన మాత్రమే అని కోర్టు పేర్కొంది.

రాజ్యాంగం 340 అధికరణ క్రింద రాష్ట్రపతి కమీషన్‌ను ఏర్పాటు చేస్తే, అది రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు సంఘం చట్టం 89వ కమీషన్‌ను నియమించడానికి ఆటంకం కాబోదని కోర్టు తెలిపింది.

మొత్తం రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతుల జనాభా 52శాతం ఉన్నదన్న మురళీధరరావు కమీషన్ నిర్ణయించిన తీరు ఏకపక్షంగా వున్నదని కోర్టు స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రాతిపదికగానే ప్రభుత్వం రిజర్వేషన్ శాతం 25 నుంచి 44 శాతానికి పెంచి నందున తర్క ఏకపక్షంగా, హేతు విరుద్ధంగానే గాక, రాజ్యాంగ 15, 16 అధికరణలను ఉల్లంఘించిందని కోర్టు తెలిపింది.

రాష్ట్ర జనాభాలో వెనుకబడిన తరగతుల జనాభా ఎంతో నిర్ణయించడం కోర్టు పని కాదని, అయితే రాష్ట్ర ప్రభుత్వం, కక్షిదారులు అందించిన సమాచారం ప్రకారంచూస్తే వెనుకబడిన తరగతుల జనాభా 33.5 నుంచి 37.61 శాతం వరకూ వుండవచ్చునని భావిస్తున్నామని న్యాయమూర్తులు తెలిపారు. 1981 సం. జనాభా లెక్కలను కూడా దృష్టిలో వుంచుకుని వెనుకబడిన తరగతుల జనాభా 35.5 శాతంగా, మధ్యస్తంగా లెక్కచేయ వచ్చునని వారు అన్నారు. అయితే ఈ నిశ్చయం నిర్ధారించుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టవచ్చునని వారు సూచించారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పరిస్థితిని బట్టి కొంచెం అటూ, ఇటుగా 50 శాతానికి రిజర్వేషన్లు మించకూడదనేది సాధారణ సూత్రమనియితే 'కారీ పార్వర్డ్' నిబంధన అమలు చేసినచోట్ల పరిస్థితి మరో విధంగా వుండవచ్చునని కోర్టు పేర్కొంది.

ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల జి.వో జారీ చేయడానికి తిరుపతిలో వెనుకబడిన తరగతుల పరిశీలన పన్నాహం జరగడం కారణంగా తన్నిస్తున్నదని అయితే అందువల్ల ప్రభుత్వ తర్కకు దురుద్దేశం అంట గట్ట వీలులేదని, తిరుపతి పరిశీలన కారణంగా ప్రభుత్వం తొందరపడి, తగిన శ్రద్ధ చూపకుండ నిర్ణయం తైకొన్నదని మాత్రం అనవచ్చునని కోర్టు పేర్కొంది.

ఆదాయం కారణంగా కొందరిని రిజర్వేషన్ల నుంచి మినహాయించడం చట్ట రీత్యా సమర్థనీయమేగాక, రాంతనీయం కూడా నని అయితే ఈ సందర్భంలో ప్రభుత్వం విధించిన ఆదాయపరిమితి చాలా తక్కువగావుందని' ఇది ఏకపక్ష తర్క క్రిందనే వస్తుందని కోర్టు స్పష్టం చేసింది.

వెనుకబడిన తరగతులకు ఇచ్చిన రిజర్వేషన్లను ఈ తరగతుల్లోనే వివిధ గ్రూపుల మధ్య బదిలీ చేయరాదనే నిబంధన దుష్టంగావున్నదని కోర్టు పేర్కొంది. మూడేళ్ళ తర్వాత ప్రతి గ్రూపు కూ చెందిన భర్తీకాని ఖాళీలు వెనుకబడిన తరగతుల్లోని ఇతర గ్రూపులకు చెందాలని

(2వ పేజీ చూడుడు)

ఈ నెల పిల్లల చదువులకు ఫీజులు కట్టాలో లేదో తెలీటం లేదు!

కరాచీలో విమాన హైజాకర్లపై పాక్ కమెండోల దాడి: 40 మంది మృతి; ప్రయాణీకుల విముక్తి

కరాచీ, సెప్టెంబర్ 5 :

కరాచీ విమానాశ్రయంలో పలుగురు హైజాకర్లు చేజిక్కించుకున్న పాన్ అమెరికన్ విమానంలో దాదాపు 400 మంది ప్రయాణీకులను విడిపించటానికి పాకిస్తానీ కమెండోలు ఆకస్మికంగా జరిపినదాడిలో కనీసం కొందరి గాయపడ్డారు.

భయ భ్రాంతులైన ప్రయాణీకులు ప్రాణాలకు తెగించి తలుపులు తెరుచుకొని బయటకు పరుగులు తీశారు. కాల్పులలో దాదాపు 40 మంది ప్రయాణీకులు మరణించారు.

తమను సైప్రస్ తీసుకువెళ్ళటానికి రాత్రి 11 గంటలోగా అంగీకరించకపోతే ప్రయాణీకులను చంపివేస్తామని అంతకు ముందు హైజాకర్లు హెచ్చరించారు.

అయితే ఆ గడువు దగ్గర పడకముందే రాత్రి 9.40 గంటకు పాక్ కమాండోలు విమానంపై ఎక్కుమ్మడిగా దాడిచేశారు.

కమెండోలు ఆకస్మిక దాడికి పూనుకుంటారని ఊహించని హైజాకర్లు కమాండోలపై చేతి బాంబులు విసిరారు, కాని అవి పేలలేదు. అందుతో మరకుపాకులతో విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు.

ఈ దాడిలో ఒక హైజాకర్ మరణించాడు. మరొకడు గాయపడ్డాడు. మరో ఇద్దరు హైజాకర్లను పట్టుకున్నారు.

ఈ సంఘటన గురించి హరారేలోని ప్రధాని రాజీవ్‌గాంధీకి తెలియ చేశాడు. అర్థంలేని ఈ దౌర్జన్యకాండ పట్ల ప్రధాని తమ విచారం ప్రకటించారు.

తొలి సంఘటనలు

బొంబాయినుంచి న్యూయార్క్‌వెళ్తున్న ఒకపాన్ అమెరికన్‌విమానాన్ని కరాచీ విమానాశ్రయంలో చేజిక్కించుకున్న పలుగురు అజ్ఞాత వ్యక్తులు భారతీయ సంతతికి చెందిన ఒక అమెరికన్‌ను కాల్చి చంపారు.

అరబిక్ భాష మాట్లాడుతున్న ఈ హైజాకర్లు తమను అదే విమానంలో సైప్రస్‌కు తీసుకువెళ్ళాలని డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 7 గంటలోపల సంతతకోర్కెలను అంగీకరించని పక్షంలో యింకా ఎక్కువ మంది ప్రయాణీకులను చంపగలమని హైజాకర్లు బెదిరించారు.

అయితే ఏడు గంటలు దాటినతరువాత కూడా ఎలాంటి సంఘటనలూ విమానంలో జరుగలేదు. హైజాకర్లు తమ గడువును రాత్రి 11 గంటకు వరకూ పొడిగించారు.

హైజాకర్లు ఒక వంక విమానాన్ని స్వాధీనం చేసుకుంటుండడం గమనించిన పైలెట్లు ముగ్గురు వేరొకవంక కాక్‌పిట్ కిటికీలో నుంచి ఒక త్రాడుని జారవిడిచి దాని సహాయంతో విమానాల నుంచి పారిపోయారు.

అందులో విమానం వదిలే నాటికి లేక అధికారి విమానాశ్రయంలోనే దిగబడి పోవలసి వచ్చింది. విమానాన్ని సైప్రస్ చేర్చటానికి వైమానికులను పంపవలసిందిగా హైజాకర్లు డిమాండ్ చేశారు.

విమానానికి చెందిన పైలెట్లు అందుకు సమ్మతింపక పోవటంతో కొత్తపైలెట్ల కోసం ప్రయత్నం చేస్తున్నామని పాకిస్తాన్ సివిల్ ఏవియేషన్ అథారిటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ కుర్షీద్ అన్వర్‌మిర్జా పత్రికల వారితో అన్నారు.

విమానంలో దాదాపు 400 మంది ప్రయాణీకులు వున్నారు. ఇందులో హైజాకర్లచే కాల్చివేయబడిన వ్యక్తి సమెల్ కుమార్ అని గుర్తించబడింది. ఇతడిని కాల్చిన హైజాకర్లు విమానం తలుపువద్ద గల మెట్లమీదుగా క్రిందికి త్రోసివేశారు.

ప్రమాద స్థితిలో వున్న బాధితుడు కుమార్‌ను జిన్నా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ అతడు కన్నుమూశాడు. సమెల్‌కుమార్ వైమానిక బృందం సభ్యుడని పాకిస్తాన్ వార్తాసంస్థ వెల్లడించింది.

హైజాకర్లు ఏజాతీయులో ఇదమిద్ధంగా నిర్ధారణ కాకపోయినా అరబ్బులని అనుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. వారివద్ద తుపాకులు, చేతి బాంబులు వున్నాయి.

విమానాన్ని గ్రీస్ అజమాయిషీలో గల సైప్రస్‌లోని లార్నాకా తీసుకొనివెళ్ళటానికి వైమానికులను పంపవలసిందని హైజాకర్లు కోరారు.

హైజాకర్ల నాయకుడు తన పేరు ముస్తఫాగా ప్రకటించుకున్నాడు. నిర్బంధంలో వున్న తమమిత్రులు కాందరిని విడిపించుకోవటానికి సైప్రస్‌కు వెళ్ళదలుస్తున్నామని అతడు చెప్పాడు.

విమానంవద్దకు ఎలాంటి శకటాలను పంపవలదని అతడు పాక్ అధికారులను హెచ్చరించాడు.

పాకిస్తాన్‌లో కానీ, ఆమాటకొస్తే మరెవరితో కానీ తమకు వైరంలేదని సాయుధులు స్పష్టం చేసినట్లు పాక్ అధికారులు వెల్లడించారు.

మిత్రులనువిడిపించుకోవటానికిసైప్రస్ వెళ్ళటం ఒకటే తమ ధ్యేయమని హైజాకర్లు చెప్పారని, విమానంలోని 399 మందినీ విడుదల చేస్తేనే వారి కోరికను తీర్చటం జరుగుతుందని కాముస్పష్టం చేశామని ఎమర్జెన్సీ మీర్జా వెల్లడించారు.

తమ నూదనకు హైజాకర్లు అంగీకరించినప్పే కథ విపిస్తున్నదని ఆయన అన్నారు.

ప్రయాణీకుల భద్రతకు పాకిస్తాన్ అత్యధిక ప్రాధాన్యత యిస్తున్నదని, హైజాకర్లను రెచ్చగొట్టకుండా ప్రశాంతంగా వుండటానికి అన్ని ప్రయత్నాలూ జరుగుతున్నాయనీ ఆయన అన్నారు.

విమానంలో 400 మందిలో 193 మంది భారతీయులుఅయితే కరాచీ విమానాశ్రయంలో 114 మంది భారతీయులు దిగిపోయారు. అతరువాత హైజాకర్లు విమానాన్ని స్వాధీనంచేసుకున్న తరుణంలో అందులో వున్న భారతీయుల సంఖ్య 89 మాత్రమే.

విమానం కరాచీవిమానాశ్రయంలోదిగిన తర్వాతదానిని ఎక్కటానికివస్తున్నప్రయాణీకులతో కలిసి విమానాశ్రయం భద్రతా సిబ్బంది దుస్తులలో హైజాకర్లు విమానంలోకి వచ్చారని తెలుస్తున్నది. నీదుఉదయం 6.5 గంటలకు విమానాన్ని అదుపులోకి తీసుకున్నారు.

విమానాన్ని హైజాక్ చేసింది తమవారేనని లిబియన్ రివెల్యూషనరీ సెల్ వాడు నికోసియాలోని ఒక వార్తా సంస్థకు 'టెలిఫోన్‌లో తెలియచేశారు. ఈ పేరు ఇంతవరకూ ఎవరూ వినలేదు.

''అమరజీవి బుట్టో దేవుని నిపాయిల సంస్థ'' అని చెప్పుకుంటున్న ఒక సంస్థ కూడా ఈ పనిచేసింది తనువారేనని లీబర్టీలోని ఒకవార్తా పత్రికకు తెలియ చేసింది.

విమానం హైజాక్ చేసిన సందర్భంగా హైజాకర్లు జరిపిన కాల్పులలో మరణించిన వ్యక్తి కాక మరొకడు గాయపడ్డారనీ, అంతేకాక ప్రక్కన గలమరో విమానంలోకి పరుగులు ఎక్కిస్తున్న కూలీలు సైతం గాయపడ్డారని తెలుస్తున్నది.

ఈ సంఘటనలు జరిగిన వెంటనే పాకిస్తాన్ దళాలు విమానాన్ని చుట్టుముట్టి, చుట్టుప్రక్కలగల విమానాలను దూరంగా తీసుకుపోయాయి.

హరారే సభలో ఆందోళన

హరారే, సెప్టెంబర్ 5:

కరాచీలో యిద్దరు సాయుధ వ్యక్తులు జెట్ విమానాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన యిక్కడ శరాత్రిముగియవున్న అలీనదేశాలశిఖరాగ్రసభలో తీవ్రవాదంమీద చర్చలను కేంద్రీకరించడానికిదారితీసింది. శిఖరాగ్రసభ రాజకీయకమిటీ ఇరాన్-ఇరాక్ యుద్ధంతో పాటే దాదాపుఅన్ని వివాదాస్పద అంశాలమీద తీవ్రవాదాన్ని మినహాయించి ఏకాభిప్రాయం వ్యక్తమయ్యే సూత్రాలను రూపొందించింది.

విమానం స్వాధీన సంఘటనలో లిబియా దేశస్థుల ప్రమేయంలేదని గడాఫీ శ్రీ రాజీవ్‌గాంధీకి చెప్పారు. విమాన ప్రయాణీకుల రక్షణకుసకల తర్యలు తీసుకోగలమని పాక్ అధ్యక్షుడు జియావుల్ హక్ భారత ప్రధానికి హామీయిచ్చాడు. భారతదేశం పక్షాన ఈ సంఘటనను తీవ్రంగా ఖండించింది.

పాకిస్తానీయులు కాదు

శిఖరాగ్ర సభకు హాజరైన పాకిస్తాన్ అధికారులకు హైజాకర్లు ఏదేశస్థులనే విషయంలో వివరాలు తెలియరాలేదు. అయితేవారు పాకిస్తానీయులు మాత్రం కాదని అధికారులు చెప్పారు. హైజాకర్లు కాల్పివేసిన వ్యక్తి అమెరికాపౌరసత్వం పొందిన భారతీయుడని తెలిసింది.

హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్లరాదని ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 5:

వెనుకబడిన తరగతులకు పెంచిన రిజర్వేషన్లను కొట్టివేస్తూ నేడు తీర్పు చెప్పిన రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం తన తీర్పునకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు నివేదించుకునేందుకు అనుమతిని నిరాకరించింది.

కోర్టు తీర్పు వెలువరించగానే వెనుకబడిన తరగతుల సంఘాల లాయరు సుప్రీంకోర్టుకు నివేదించుకోవడానికిఅనుమతించాలని నోటి మాటగా కోర్టువారిని అర్థించారు. కోర్టుఅనుమతిని నిరాకరించింది.

జీవన్‌రెడ్డి యింటిముందు నిరసన ప్రదర్శన

హైదరాబాదు, సెప్టెంబర్ 5:

హైకోర్టు తీర్పుకు నిరసనగా పక్ష సంగ్రామ పరిషత్తు వాలంటీర్లు నేడు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జీవన్‌రెడ్డి యింటిముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పోలీసులు స్వల్పంగా లాఠీ చార్జీ చేసి వారిని చెదరగొట్టారు. ప్రదర్శకులలో కొందరిని అరెస్టు చేసినట్లు తెలిసింది.

సంపాదకీయం:-

రిజర్వేషన్‌ల హెచ్చింపుపై తీర్పు

వెనుకబడిన తరగతులవారికి విద్యాసంస్థలలోను, ఉద్యోగాలలోను రిజర్వేషన్‌ను 25 శాతంనుంచి 44 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన జి. ఓ.ను రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. వెనుకబడిన తరగతులలో రు. 12 వేలు ఆదాయం లోపువారికే రిజర్వేషన్‌లు వర్తిస్తాయన్న క్లాజును కూడా హైకోర్టు రద్దు చేసింది. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం యీ నిర్ణయాలు చేసింది. అయితే షెడ్యూల్డు తరగతులకు 14 నుంచి 15 శాతానికీ, షెడ్యూల్డు తెగలకు 4 నుంచి 6 శాతానికి పెంచిన రిజర్వేషన్‌లు సక్రమమే అని హైకోర్టు తీర్పు ఇచ్చింది. వె. బ. త. వారికి రిజర్వేషన్‌ల హెచ్చింపు, ఆదాయ పరిమితి విధింపు రాజ్యాంగం 15, 16 అధికరణలకు విరుద్ధమని హైకోర్టు పేర్కొంది. రిజర్వేషన్‌లపై రెండున్నర వెలలుగా తీవ్రమైన ఆందోళనతో రాష్ట్రం అట్టుడికి పోతోంది; వర్తమానవిద్యాసంవత్సరం పోయినట్లే.రిజర్వేషన్‌ల హెచ్చింపుపై హైకోర్టు త్వరితగతిని విచారణ పూర్తి చేసి తీర్పు ఇవ్వడం ముదావహం. ప్రభుత్వ జి. ఒ. పై న్యాయమూర్తి శ్రీ ఆంజనేయులు స్టే ఇస్తూ, రాష్ట్రంలో అల్లకల్లోల పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. ఇప్పుడు ధర్మాసనం కూడా పరిస్థితి అంత తీవ్రంగాను తీసుకుని, వ్యవహరించిందనే చెప్పాలి.

హైకోర్టు తీర్పు ప్రకారం మురళీధరరావు కమీషన్ నివేదికపై ప్రభుత్వం తొందరపాటుగా నిర్ణయం తీసు కొన్నదని చెప్పాలి. వె.బ.త లలో మరో తొమ్మిది కులాలను చేర్చడంలోకమీషన్ తన పరిధిని అతిక్రమించి వ్యవహరించిందని కూడాహైకోర్టు తెలిపింది.నివేదికపై అందిన అభ్యంతరాల నయినా ప్రభుత్వం పరిశీలించకుండా, తిరుపతిలో జరిగే వె.బ.త. మహాసభను దృష్టిలో పెట్టుకుని ఆదరాబాదరాగా నిర్ణయం తీసుకున్నదని హైకోర్టు పేర్కొనడం ప్రభుత్వ చర్యను గర్హించడమే.

పైగా వె.బ.త. జనాభా 52 శాతం ఉన్నదన్న వాదాన్ని కూడా హైకోర్టు అంగీకరించలేదు. తమకు ప్రభుత్వము, ఇతర వర్గాలవారు అందజేసిన లెక్కల ప్రకారం వె.బ.త. జనాభా 33.5 నుంచి 37.61 శాతం ఉన్నదనీ, అందువల్ల 35.5 శాతాన్ని తీసికోవచ్చుననీ, 81 జనాభా లెక్కల ప్రకారం కూడా యీ శాతం యింతే ఉంటుందనీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తరగతుల జనాభా మదింపులోను, రిజర్వేషన్‌ల నిర్ణయంలోను తమ సూచనను పరిగణనలోనికి తీసుకోవాలని కోర్టు వారు తెలిపారు.

హైకోర్టు తీర్పుపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు వ్యాఖ్యానిస్తూ, అన్నివర్గాల వారితోను, పార్టీలతోను కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసికోగలమని చెప్పడం సంతోషించదగిన విషయం. ఈ సమస్యకు సంబంధించిన ఉభయవర్గాల విద్యార్థులతో కూడా సంప్రదించి, ముఖ్యమంత్రి అందరికీ సంతృప్తికరమైన విధానాన్ని రూపొందించగలరనే ఆశిద్దాం.

కేంద్ర సిబ్బందికి వేతనాలు పెంపు: ఫిట్‌మెంట్‌లో కనీసం రు. 75 లబ్ధి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:

నాల్గవవేతన సంఘం సిఫార్సులదాదాపుగా అన్నిటినీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. కొన్ని సందర్భాలలో సిఫార్సులకు మించిన ప్రయోజనం కూడ ఉద్యోగులకు కలిగించబడింది.

ప్రభుత్వ నిర్ణయంవల్ల దాదాపు 50 లక్షల మంది కేంద్రఉద్యోగులు-సాయుధ దళాలు, పోలీసుసిబ్బందితోసహా-లబ్ధిచెందగలరు. ప్రతిఉద్యోగికి ఒక్క ఫిట్‌మెంట్‌లోనే కనీసం రు. 75 రూపాయలు పెరుగగలదు. వేతనసంఘం సిఫార్సులపేనిన ఫిట్‌మెంట్ ప్రయోజనం రు. 60 మాత్రమే.

చాలవరకూ 1వ తరగతి ఉద్యోగులతో కూడిన ఎ తరగతి ఉద్యోగులకు సంబంధించిన నిర్ణయం తరువాత తీసుకోబడగలదు.

కమీషన్ నిర్ణయం ప్రకారందాని సిఫార్సులు ఏప్రిల్ ఒకటినుంచిఅమలు జరుగవలసి వుందిగాని ఈ సిఫార్సులను 1986 జనవరి 1 నుంచి అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది.

సిఫార్సుల ప్రయోజనం ఉద్యోగులకు నవంబర్ ఒకటిన లభించే అక్టోబర్ జీతంతో అందటం ప్రారంభం కాగలదు. జనవరి నుంచి సెప్టెంబరు మధ్య కాలానికి యివ్వవలసిన జీతం తేడాను ఎలా చెల్లించాలన్న విషయాన్ని సమిష్టి సంప్రతింపుల సంఘంతో చర్చించి నిర్ణయిస్తారు.

ప్రభుత్వ రంగ సంస్థలలో సమానంగా వేతనాలు చెల్లించాలన్న కోర్కెను తప్ప మిగిలిన కోర్కెలు పెక్కింటిని ప్రభుత్వం ఆమోదించింది.

ప్రభుత్వ నిర్ణయంవల్ల ఖజానాకు సాలీనా అయ్యే ఖర్చు రు. 2139 కోట్లు. రెండు వాయిదాల శాశ్వతిక సహాయముతో సహా వేతనసంఘం సిఫార్సుల అమలువల్ల రు. 2000 కోట్లు అదనంగా ఖర్చుకాగలదనీ, ఈ సిఫార్సులను మెరుగు పరచినందువల్ల రు. 139 కోట్లు పునరావృతంకాని ఖర్చు రు. 166 కోట్లు అనీ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వెంకటరామన్ వెల్లడించారు.

కేంద్ర ఉద్యోగుల పనిగంటలను వారానికి 37 1/2 నుంచి 40కి పెంచటం జరిగింది.

ఇంటి అద్దె అలవెన్సును ముడింతలు పెంచవలసిందిగా కమీషన్ సిఫార్సు చేసింది. ఇందువల్ల రు. 350 కోట్లు ఖజానాకు అదనపు ఖర్చు కాగలదు.

ప్రభుత్వం కల్పించే వసతిలో నివసించేవారినుంచి ఇంటిఅద్దె అలవెన్సు క్రింద మినహాయించే మొత్తం వేతనాల పెంపువల్ల అతిగా ఉండకుండా చూచేందుకు తగు పద్ధతులు రూపొందించబడుతున్నాయి.

కొత్త ఇంటిఅద్దె అలవెన్సు, సిటీ కాంపెన్ సేటరీ అలవెన్సులు అక్టోబర్ 1 నుంచి ఉద్యోగులకు లభించగలవు కడపు బత్తెం మాత్రం గత జనవరి 1 నుంచి అమలు చేయబడగలదు.

రిటైర్‌మెంట్ సమయంలో సొమ్ము చేసుకోదగు సెలవు దినాలను 180 నుంచి 240 కి పెంచారు.

సెక్రటేరియట్ సిబ్బంది గైర్ హాజర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 5

రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు నేడు గురువారం మూడవరోజున తమ నిధులను బహిష్కరించారు. నేటి ఉదయం సచివాలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన విలేకరులకు తాళాలువేసిన తలుపులు ఎదురయ్యాయి. జంటనగరాల్లో నవసంఘర్షణ సమితి నిర్వహిస్తున్న బంద్ కారణంగా బస్సులు సరవకపోవటంలో చాలామట్టుకు ఉద్యోగులు సచివాలయానికి రాలేదు. స్వంత వాహనాలపై సచివాలయానికి చేరుకొన్న అతి కొద్ది మంది ఉద్యోగులు కూడా నిర్విహణలో పాల్గొనలేదు.

గత రెండు రోజులుగా జరిగిన సంఘటనలపై ప్రభుత్వం దర్యాప్తుకు ఆదేశించడంతో నేడు ఉద్యోగుల మోహాల్లో ఉండడంలో వాటిని పగులగొట్టించి లోనికి ప్రవేశించాడు.

తర్వాతకొందరుమంత్రులు మెల్లమెల్లగా సమావేశానికి వచ్చారు. శ్రీ యు తు లు. ముద్దు కృష్ణమనాయుడు, రాజగోపాలరెడ్డి అశోకగజపతిరాజు అధికార వాహనాల్లో కాకుండా ప్రయివేటు వాహనంలోవచ్చారు. మరో మంత్రి శ్రీ ఫరూక్ పోలీసుకారులో వచ్చారు.

సన్మానం పొందిన ఉపాధ్యాయులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 5

గురుపూజోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు నేడు సన్మానించిన వారిలో సర్వశ్రీ పి. వి. కె. శ్రీనివాసరావు, ఎల్. టి. రామశర్మ, ఏం మహమ్మద్ ఖానీం. జి.వి. రామవులు, ఏ. సుబ్బరాయుడు, పయ్యాడ దస్తగిరి. టి. కృష్ణయ్య. శ్రీమతి డి. కళావతి, సర్వశ్రీ పి. రాంరెడ్డి. బి. రామదాసు, వై. భాస్కర్, జి. నరసింహులు, కె. లింగయ్య. ఏం. వీరభద్రరావు, వై. భాస్కరరావు, ఎన్. చిన్నయ్య, సయ్యద్ ఇసాక్. శ్రీమతి బషీదున్నీసాబేగం.

ఇంకా విస్టర్ మేరీ రీటా. సర్వశ్రీ ఎం.వి. సుబ్బారావు, ఎ.వి. రమణయ్య, పి. వాగేశం, వై. శ్రీనివాసరావు. పి.జె వంశరత్నంజి.హేరంబరావుఎన్.వీరయ్య ఎం.నారాయణవి.పదాకిన్.పి.హెచ్. శ్రీనివాసరావు, నరసింహారావు. మహమ్మద్ బషీరుద్దిన్, బిసిదారి, ఎ. ఉమామహేశ్వరరావు, డి. శంకరరావు. శ్రీమతి పి. అరుణాకుమారి, శ్రీమతి టి.సులోచన ఉన్నారు.

సన్మానం పొందిన రిటైరైన ఉపాధ్యాయులలో సర్వశ్రీ వి. జోసెఫ్, కె. మల్లయ్యప్ప అర్. సత్యం. బి. బుసప్ప మిహమ్మద్ అబ్దుల్ రజాక్. ఎం. వి. నారాయణ రావు, కె. సోమయ్య, ఎస్. రామారావు, కె. సత్యనారాయణ శర్మ గోవిందస్వామి. జి. వి. తులపతి రావు డి. కామేశ్వరరావు, ఎం. వెంకటరత్నం ఎ. జగన్నాథ రావు, వి.ఎస్.అర్.అంజనేయులు, ఎస్. సోమన్న, కె. గంగారాం, జి. జోసెఫ్, ఎం. కృష్ణమూర్తి, ఎ.టి. క్రిష్ణ య్య. టి. కృష్ణా రెడ్డి శ్రీమతి జి. కె. హెర్బెర్ట్ ఉన్నారు.

జి.టి. ఎక్స్ ప్రెస్‌కు ఉత్తి బాంబు బెదిరింపు

నెల్లూరు, సెప్టెంబరు 5:

మద్రాసు-న్యూఢిల్లీ జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో బాంబు వుంచిన్న బెదిరింపు ఉత్తి బెదిరింపని తేలిపోయింది.

ఈరైలు నిన్న మద్రాసునుండి బయలు దేరిన తరువాత అందులో బాంబువుందని గూడూరు, నెల్లూరు స్టేషన్‌లకు మద్రాసు నుండి సమాచారం అందింది. వెంటనే రెండుచోట్ల స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులు బాగీలన్నిటినీ సోదా చేశారు, అయితే బాంబు ఎక్కడ కనిపించలేదు, ఫలితంగా రైలు గూడూరు నుండి 20 నిమిషాలు, నెల్లూరు నుండి 15 నిమిషాలు ఆలస్యముగా బయలు దేరింది.

ఉపాధ్యాయులచే నల్లబాడ్జీలధారణ

ఇది ఇలాఉండగా. కొందరు ఉపాధ్యాయులు నల్లబాడ్జీలు ధరించి ఈ సమావేశానికి హాజరయ్యారు. ఉపాధ్యాయులతో ప్రభుత్వం గతంలో కుదుర్చుకున్నఒప్పందాలకు ఉత్తర్వులు జారీ చేయనందుకు నిరసనగా నల్లబాడ్జీలు ధరించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ వి. మోహనరెడ్డి చెప్పాడు.

సినీ నిర్మాత రామకృష్ణా రావు కాలధర్మం

మద్రాసు, సెప్టెంబర్ 5:

ప్రముఖ సినీనటి, గాయకురాలు శ్రీమతి భానుమతి భర్త శ్రీ పి. ఎస్. రామకృష్ణారావు నిన్న అమెరికాలో మరణించారు.

తెలుగు, తమిళ సినిమాల నిర్మాత, దైరెక్టరు అయిన శ్రీ రామకృష్ణా రావు (67) హృద్రోగ చికిత్సకై అమెరికా వెళ్ళారు. వీరికి ఒక కుమారుడు కూడా వున్నాడు.

లారీ ప్రమాదంలో ముగ్గురు మృతి

కర్నూలు, సెప్టెంబరు 5

కర్నూలు-కడప రహదారిలో ఎర్రగుంట్ల వద్ద ఒకలారీ తిరగబడి ముగ్గురు అక్కడికక్కడే మరణించారు, మరణించిన వారిలో లారీక్లీనరు ఉన్నారు. హైదరాబాదు నుండి కడపవెళుతున్న యీ లారీ విపరీత వేగంవలన తిరగబడిపోయింది. తీవ్రగాయాలు తగిలిన డ్రైవర్‌ను మరో వ్యక్తిని అళ్ళగడ్డ ఆస్పత్రిలో చేర్చారు.

నేడు విద్యాలయాల బహిష్కరణకు స.సం.ప. పిలుపు

హైదరాబాద్ సెప్టెంబర్ 5:

రాష్ట్ర ప్రభుత్వం బి.సి.లకు పెంచిన రిజర్వేషన్లను హైకోర్టు కొట్టివేసినందుకు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు. కళాశాలలు బహిష్కరించాలని రిజర్వేషన్ అనుకూల సమసంగ్రామపరిషత్ నేడు పిలుపు యిచ్చింది. హైకోర్టు తీర్పునకు నిరసన వ్యక్తం చేయడానికి రాష్ట్రవ్యాప్తబంద్‌కు, ఈరోజిచ్చిన పథకాలు సమావేశాలు నిర్వహిస్తామని ఈపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య ఒక ప్రకటనలో నివేదించాడు, కుల నిర్మూలనను వ్యతిరేకించే శక్తులే హైకోర్టు తీర్పు తోడ్పడుతుందని ఆయన వ్యాఖ్యానించాడు.

వెనుకబడిన తరగతుల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఏం. ఈశ్వరయ్య, వెనుకబడిన తరగతుల సంఘ ప్రతినిధి శ్రీ జి. రామమూర్తి. ఇతరులు హైకోర్టు తీర్పును విమర్శిస్తూ ప్రకటనలు జారీచేశాడు.

రిజర్వేషన్ల పరిరక్షణ సంస్థ నిరసనదినం

హైదరాబాదు, సెప్టెంబర్ 5:

హైకోర్టు తీర్పువల్ల సామాజిక న్యాయం లభించలేదని అం.ప్ర. రిజర్వేషన్ల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఏం. వీరకంఠేశ్వర రావు అభిప్రాయపడ్డాడు. సెప్టెంబర్ 9వ తేదీన నిరసనదినం పాటిస్తామనీ, ఆరోజు రాష్ట్రబంద్‌ను కూడా నిర్వహిస్తామని ఆయన చెప్పాడు.

దురదృష్టకరం

హైకోర్టు ఇచ్చినతీర్పు దురదృష్టకరం అని నగర బి.సి. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణ అభివర్ణించాడు.

ఈ కేసును సుప్రీం కోర్టులో కేంద్ర మంత్రి శ్రీ పి. శివశంకర్ వాదించాలని ఆయనకోరాడు.

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వులనుహైకోర్టు కొట్టివేయడం దురదృష్టకరం అని తెలంగాణా ఘట్టకారుల సహకార సంఘం పేర్కొన్నది.

"ఎన్టీఆర్ రాజీనామా చేయాల్సిన పనిలేదు"

హైదరాబాదు, సెప్టెంబర్ 5

హైకోర్టు రిజర్వేషన్ల పెంపుదలకు వ్యతిరేకంగా తీర్పుఇచ్చినంత మాత్రాన ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు రాజీనామా చేయాల్సిన అవసరం ఎంత మాత్రంలేదని తెలుగుదేశం రాజ్యసభ సభ్యుడు శ్రీ పుట్టపాగ రాధాకృష్ణ నేడొక ప్రకటనలో తెలిపాడు.

హైకోర్టు తీర్పునకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కొందరుకోరడంవల్లఆయన విస్మయం వ్యక్తంచేస్తూ మాదుకున్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం చొరవతో తీసుకొన్న నిర్ణయాలు న్యాయ స్థానంలో నిలవనంత మాత్రాన రాజీనామా చేయాలసడం సబబు కాదన్నాడు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా బి.సి. రిజర్వేషన్‌ల విషయమై హైకోర్టురెండుసార్లు తీర్పునిచ్చినపుడు అప్పటి ముఖ్యమంత్రు లెవ్వరూ రాజీనామా చేయలేదని ఆయనఅన్నాడు.

రెడ్ క్రాస్ నిధికి నటుడు కృష్ణ రు. 4 లక్షల విరాళం

హైదరాబాద్, సెప్టెంబరు 5:

ప్రముఖ సినీ నటుడు శ్రీ కృష్ణ, ఆయన భార్య శ్రీ మతి విజయనిర్మల, యితర కుటుంబ సభ్యులు నేడు రాష్ట్ర భవన్‌కు వెళ్లి రెడ్ ప్రకృతి ప్రమాద సహాయనిధికి విరాళంగా నాలుగు లక్షల 52వేల రూపాయల చెక్కులను గవర్నరు కుముద్‌బెన్‌జోషికి అందజేశారు. శ్రీ కృష్ణ నాలుగు లక్షలకు, శ్రీ మతి విజయనిర్మల రు.60 వేలకు, కృష్ణ సోదరి శ్రీమతి మంగమ్మ రెండు వేలకు చెక్కులను యిచ్చారు. భూరి విరాళం అందజేసిన వారిని గవర్నరు అభినందించారు.

ఉద్యోగులపై చర్య: 24 గురు మంత్రుల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 5:

సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయంపైనపాత్రికేయులుఫోటో గ్రాఫర్లపైన జరిగిన దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని 24మంది మంత్రులు ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

సచివాలయంలో గత రెండురోజులుగా జరిగిన దౌర్జన్యకర సంఘటనల గురించి చర్చించేందుకు నేడే ఉదయం సచివాలయంలో హోం మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు చాంబర్స్‌లో సమావేశం జరిపిన మంత్రులు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు.

ముఖ్యమంత్రికార్యాలయంపైన పత్రికా ప్రతినిధులు ఫోటోగ్రాఫర్లపైన జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. శ్రీ వసంతనాగేశ్వరరావు ప్రకటనను విలేకరులకు విడుదల చేశారు.

ఈ సంఘటనలు నాగరిక ప్రవర్తనానికి తలవంపు తెచ్చేవని, పేర్కొన్నారు, రాష్ట్రం ఒక వైపు అనావృష్టితోనూ, మరొక వైపు వరదతోనూ సతమతమవుతున్నదని, రాష్ట్ర ప్రజానీకానికి యుద్ధ ప్రాతిపదిక మీద సహాయ సహకారాలు అందించే కృషిలో ప్రభుత్వం నిమగ్నమైన తరుణంలో ఇటువంటి సంఘటనలు జరగడం శోచనీయమని విమర్శించారు.

బాధ్యతలను విస్మరించిన కొంతమంది సచివాలయ సిబ్బంది ఇటువంటి ప్రకటనలకు పాల్పడడం దర్యాప్తులకు పాల్పడడం గర్హనీయమని, పేర్కొన్నారు. ఇటువంటి అరాచకవాదుల దర్యాప్తులపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగుదర్యాప్తు తీసుకొంటామని హామీ ఇచ్చారు.

సమావేశానికి శ్రీ వసంత నాగేశ్వరరావుతో పాటు అటవీశాఖ మంత్రి శ్రీ మహీపాల్‌రెడ్డి, చిన్నతరహా పరిశ్రమల మంత్రి శ్రీ ఎస్. రామచంద్రా రెడ్డి, రోడ్లు భవనాల శాఖమంత్రి శ్రీ ఇంద్రారెడ్డి, కార్మికమంత్రి శ్రీ ఇంద్రారెడ్డి, పశుసంవర్ధక మంత్రి శ్రీ పయోజ్. దేవాదాయ శాఖ మంత్రి శ్రీ యతిరాజారావు. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పరిపేగౌడ్, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ ఎం. నరసింహులు, ఆర్థిక మంత్రి శ్రీ మహేంద్రనాథ్, వ్యవసాయ మంత్రి శ్రీ రాజగోపాలరెడ్డి, గిరిజన శాఖ మంత్రి శ్రీ జి. రాజారావు ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీ ముద్రగడ పద్మనాభం, సహకార శాఖ మంత్రి శ్రీ వై. రామ

(4 వ పేజీ చూడుడు)

జంటనగరాల బంద్ జయప్రదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 5

ఆంధ్ర ప్రదేశ్ నవ సంఘర్షణ సమితి ఇచ్చిన పిలుపు మేరకుశుక్రవారం జంట నగరాలలో బంద్ పాటించబడింది.

ఈ నెల 3వ తేదీన సచివాలయం వద్ద పికెటింగు చేసిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీ చార్జికి నిరసనగా నవ సంఘర్షణ సమితి ఈ రోజు జంటనగరాల బంద్‌కు పిలుపు యిచ్చింది.

బంద్ వల్ల జంటనగరాలలో దుకాణాలు సినిమాహాళ్ళు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థలను మూసివేశారు. సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలో కొద్ది దుకాణాలను మాత్రం తెరిచారు.

దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపోవద్దకొందరు ఆందోళనకారులు బస్‌లపై రాళ్ళు రువ్వడంతో పోలీసులు వారిని చెదరగొట్టడానికి లాఠీచార్జి చేసి, పరిస్థితి లేకపోగా భావ్యదాయువు ప్రయోగించారు. ఈ సందర్భంలో రెండు బస్‌లు, పోలీసు జీప్ పెట్రోల్ జీప్ రాళ్ళ విసరడం వల్ల దెబ్బతిన్నాయి

ఈరోజు ఉదయం రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ 53 బస్‌లను తిప్పడానికి బయటకు తీసుకు రాగా. దాదాపు 20 బస్‌లను ఆందోళన కారులు రాళ్ళతో కొట్టడం. హైదరాబాద్ శంకర్‌మఠ్. చైతన్యపురి వనస్థలీపురం. మాసబ్‌ట్యాంకు, మోతి మార్కెట్ ప్రాంతాలలో జరిగాయి బస్‌లను దెబ్బతీయడంతో రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ బస్‌లను రద్దు చేసుకొన్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

మామూలుగా తిరిగే సంఖ్యలో గూడా ఈ రోజు ఆటోరిక్షాలు తిరగలేదు. బస్‌లు లేకపోవడంతో కార్యాలయాలకు వెళ్ళేవారు. ఇతరచోట్లకువెళ్ళవలసిన ప్రయాణీకులు అధిక మొత్తాలు చెల్లించి వీధుల్లో శేకలు వేస్తూ ఈ రేగింపు జరిపారు.

"జయంమనదే - ఎ. పి. ఎన్. ఎస్, ఎస్, ఎస్." అనే నినాదంగల బేనర్లతో నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు తిరిగారు.

అదిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసం వద్దకు రాగానే వారు హేళనగా ఈలలు, శేకలు వేశారు.

గూడా ఈ రోజు మూసి వేయబడ్డాయి.

బంద్ సందర్భంగా ప్రముఖవ్యాపార కేంద్రాలైన కోఠి, అదిక్స్, చార్మినార్, బేగంబజార్ ప్రాంతాలలో దుకాణాలన్నీ మూసివేయడంతో నిర్మానుష్యంగా కనిపించాయి.

మలక్‌పేటలో 50 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఆందోళనకారులు 11 లారీల అద్దాలను పగులగొట్టారు. 7 ప్రైవేటు బస్‌లు ప్రైవేట్‌లో గాలి తీసివేశారు.

రిజర్వేషన్ల పెంపుదలపై హైకోర్టులో తీర్పు తమకు అనుకూలంగా వచ్చినందుకు ఆంధ్రప్రదేశ్ నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు వేలాది మంది హర్షాతిరేకంగా లారీలలో. జీప్‌లలో నగర వీధులలో శేకలు వేస్తూ ఊరేగింపు జరిపారు.

"జయంమనదే - ఎ. పి. ఎన్. ఎస్, ఎస్, ఎస్." అనే నినాదంగల బేనర్లతో నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు తిరిగారు.

అదిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసం వద్దకు రాగానే వారు హేళనగా ఈలలు, శేకలు వేశారు.

సుప్రీంకోర్టుకెళతాం: కొండాలక్ష్మణ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 5:

హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా తాము సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తుకొంటామని టి.సి.ం నాయకుడు శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ ఒక ప్రకటనలో తెలిపాడు.

రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఉత్పన్నమయ్యే పరిణామాలను చర్చించేందుకు వెంటనే శాసనసభను సమావేశపర్చాలని రాష్ట్ర పి. పి. ఐ కార్యదర్శి శ్రీ ఎన్. గిరిప్రసాద్ కోరాడు. కోర్టుతీర్పుపై సుప్రీంకోర్టుకు వెళ్ళాలా వద్దా? అన్న విషయాన్ని రిజర్వేషన్ల విధానాన్ని కూలంకషంగా అన్ని పార్టీలతో చర్చించడానికి అవకాశం ఉంటుంది కనుక అసెంబ్లీని సమావేశపరిస్తే సబబుగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డాడు.

రిజర్వేషన విధానాన్ని సమీక్షించాలి

రిజర్వేషన్ల విధానాన్ని తిరిగి సమీక్షించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ కోరాడు. హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది కనుక ఆ మేరకు అందరికీ ఆమోదయోగ్యమైన విధానాన్ని రూపొందించాలని శ్రీ దత్తాత్రేయ కోరాడు.

హైకోర్టు తీర్పు ఇలా వస్తుందని తాను ముందే ఊహించానని రాష్ట్ర జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ పి. బాబుల్ రెడ్డి వ్యాఖ్యానించాడు. తాను విజయవాడలో ఉండగా ప్రభుత్వం బి.సి.లకు రిజర్వేషన్లను పెంచుతూ నిర్ణయం చేసినపుడే "ఇది కోర్టులో నిలవబోదనీ, రాజ్యాంగ బద్ధం కాదనీ" అన్నానని శ్రీ బాబుల్ రెడ్డి ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పాడు. ఏదేమైనా శ్రీ ఎన్.టి.ఆర్.ను హైకోర్టు రక్షించింది" అని శ్రీ రెడ్డి అభిప్రాయపడ్డాడు.

చర్చలలో ప్రతిష్టంభన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 5:

సచివాలయ సిబ్బంది నాయకులకూ ప్రభుత్వ ఉన్నతాధికారులకూ నేడు మధ్యాహ్నం జరిగిన చర్చలు ఒక కొల్కి రాలేదు, చర్చలు అర్థవంతంగా ముగియడంతో ప్రతిష్టంభన ఏర్పడింది. సమావేశం అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రావణ్‌కుమార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చర్చలు తిరిగి కొనసాగుతాయాని చెప్పారు, అయితే ఎప్పుడు జరుగుతాయో చెప్పలేదు. చర్చల వివరాలను చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ప్రెస్ ఫోటోగ్రాఫర్లపై దాడి: ఎన్టీఆర్ ఖండన

హైదరాబాద్, సెప్టెంబర్ 5

నిన్న సచివాలయంలో ప్రభుత్వోద్యోగులో ఒక వర్గంవాడు ప్రెస్ ఫోటోగ్రాఫర్లపై దాడిచేసి వారిని దాడుంగా కొట్టి హింసించిన సంఘటన వల్ల ముఖ్యమంత్రి విధానాన్ని వ్యక్తం చేశాడు.

ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమైనదని అన్నాడు. ఫోటోగ్రాఫర్లు పొగొట్టుకున్న కెమరాలు, ఇతర వస్తువులను ప్రభుత్వంవారికిఅప్పగించి కొనిపెడుతుందని ఆయన ప్రకటించాడు.

భవిష్యత్‌లో మెంగాలని, సచివాలయం పవిత్రతనుగౌరవించాలనిఆయన అన్నాడు.

7న తె.దే పార్టీ ప్రత్యేక సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 5:

తెలుగుదేశం పార్టీ ప్రత్యేక సమావేశం ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు గండిపేట లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు నేడొక ప్రకటనలో తెలియ చేశారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి.రామారావు ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తాడు. పార్టీకి చెందిన శాసన సభ్యులు పార్లమెంటు సభ్యులు. పార్టీ జిల్లా విభాగాల అధ్యక్షులు. కార్యదర్శులు. పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు ఈ సమావేసానికి హాజరు కావాలని శ్రీ నాయుడు ఆ ప్రకటనలో కోరాడు.

శుక్రవారం నాడు నవసంఘర్షణ సమితి విజయోత్సవ ఊరేగింపు

ఉత్తర్వు రద్దుచేసుకునేదాకా ఉద్యమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబర్ 5

వెనుకబడిన తరగతులకు పెంచిన రిజర్వేషన్లను రాష్ట్ర హైకోర్టు కొట్టివేస్తూ యిచ్చిన తీర్పును రాష్ట్ర నవసంఘర్షణ సమితి హర్షించింది. హైకోర్టు తీర్పును సమితి ప్రతిభటకు. ప్రజాస్వామ్యానికి విజయంగా పేర్కొంది. రిజర్వేషన్‌లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వును ఉపసంహరించుకునే దాకా తమ ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించింది. అన్ని రాజకీయ పక్షాల నాయకులు. మేధావులు రిజర్వేషన్ల పెంపుదల ఉత్తర్వు ఉపసంహరణకు ముఖ్యమంత్రి శ్రీ రామారావు మీద వత్తిడితీసుకురావాలని విజ్ఞప్తి చేసింది.

హైకోర్టు తీర్పు వెలువడగానే నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు లాల్ బహదూర్ స్టేడియంలోని తమ కార్యాలయంవద్ద టపాకాయలు పేల్చి విజయోత్సవం జరుపుకున్నారు. సమితి నాయకులు వరుసగా ఉపన్యసిస్తూ హైకోర్టు తీర్పుపట్ల హర్షం ప్రకటించారు.

అందోళన కారులతో నేడు ముఖ్యమంత్రి చర్చలు

హైకోర్టు తీర్పుపై ముఖ్యమంత్రి శ్రీ రామారావు తన నివాసస్థానంలో రేపు సాయంత్రం నవసంఘర్షణ సమితి నాయకులతో చర్చలు జరపనున్నట్లు తెలిసింది. ఇదే విషయంపై ముఖ్యమంత్రి ఆదివారం నాడు ప్రతిపక్ష నాయకులతో సంప్రదింపులు సాగిస్తాడు.

ఎన్. టి. ఆర్. రాజీనామా చేయాలి

హైదరాబాదు, సెప్టెంబర్ 5:

రిజర్వేషన్ల పెంపుదలపై హైకోర్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది కాబట్టి నైతిక బాధ్యత వహిస్తూ శ్రీ ఎన్.టి. రామారావు వెంటనే రాజీనామా చేయాలని నవసంఘర్షణ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ కె. రవీందర్ రెడ్డి డిమాండ్ చేశాడు.

తీర్పును శిరసావహిస్తూ ప్రభుత్వ రిజర్వేషన్‌లు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించు కోవాలని శ్రీ రెడ్డి కోరాడు.

హైకోర్టు తీర్పు ప్రతిభటకూ-ప్రజాస్వామ్యానికి విజయం అని ఆయన పేర్కొంటు భవిష్యత్‌లో ముఖ్యమంత్రి ఇలాంటి తర్యలకు పూనుకోకుండా ఉండాలనీ, లక్షలాది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడవద్దని శ్రీ రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశాడు. ప్రభుత్వం ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కూడా ఆయన హెచ్చరించాడు.

చెన్నారెడ్డి అశాభావం

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఏం. చెన్నారెడ్డి తీర్పుపై వ్యాఖ్యానిస్తూ ప్రస్తుత పరిస్థితి సమసి పోగలదనే ఆశాభావం వ్యక్తం చేశాడు.

ప్రభుత్వం తొందరపాటు ఫలితమే కోర్టుతీర్పు

హైదరాబాదు, సెప్టెంబర్ 5:

న్యాయపరమైన అంశాలను లోతుగా పరిశీలించకుండా రాష్ట్ర ప్రభుత్వం తొందరపడి రిజర్వేషన్లు పెంచిన ఫలితమే హైకోర్టు తీర్పుఅని శాసనసభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎం. భాగారెడ్డి వ్యాఖ్యానించాడు. ప్రభుత్వ ఉత్తర్వు న్యాయపరంగా కోర్టులో నిలిచిపోవచ్చునని శాసనసభలో స్పష్టంచేశానని కూడా ఆయన అన్నాడు.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:

ఈ ఆస్ట్రేలియా జట్టుతో ఒక రోజు అంతర్జాతీయ క్రికెట్‌పోటీల్లో జైపూర్, శ్రీనగరలలో ఆడవలసిన భారత క్రికెట్ జట్టులో గవాస్కర్‌ను తిరిగి చేర్చాడు.

ప్రమోషన్‌లకు రిజర్వేషన్ ఏర్పాటు చెల్లుతుంది

(1 వ పేజి తరువాయి)

అవిధంగానే వాటిని నింపాలని కోర్టు సూచించింది.

ఉద్యోగాలలో ప్రమోషన్‌లకు సంబంధించి రిజర్వేషన్‌లకు గాను 180వ నెంబరు జి.వో లోని 19వ క్లాజులో చేసిన సవరణ చెల్లుతుందా. లేదా అని పరిశీలించడం ఈ రిట్ దరఖాస్తుల విచారణలో అవసరం లేదు.

మున్సిమ్‌లను కాని మున్సిమ్‌లలోని ఏ ఒక్కవర్గాన్నికాని బి.సి. లలో చేర్చనందువల్ల. రద్దు చేయబడిన జి.వో లు మంచివి కావని చెప్పలేం.

అదేవిధంగా మహిళలను చేర్చాలని ఈ కోర్టు ఎటువంటి ఆదేశాన్ని ఇవ్వలేదు.కాబట్టి నైతికవతంస్వీకరించిన షెడ్యూలు కులాలవారిని వెనుకబడిన తరగతుల నుండి తొలగించి షెడ్యూల్ కులాలలో చేర్చాలని ఆదేశించడం కూడా సాధ్యం కాదు.

15 (4). 16 (4) అధికరణలకు సంబంధించివెనుకబడిన తరగతులను నిర్ధారించడానికి లేదా గుర్తించడానికి ఒక్క కులాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోలేం. అటువంటి పద్ధతి 15వ అధికరణంలోని 1వక్లాజుకు 16వ అధికరణంలోని 1,2 క్లాజులకు భిన్నంగా ఉంటుంది.

కులరహిత సమాజస్థాపనను లక్ష్యంగా పెట్టుకున్నట్లయితే కులాలను బట్టి ఇలా విడదీయడంవల్ల నష్టం కలుగకమానదు.

ధారర్‌లో మొత్తం మీద సామాజికంగా. విద్యాపరంగా వెనుకబడిన కులాలు లేక కులవర్గాలు అనేకం ఉన్నాయి.

ఇటువంటి సందర్భంలో అట్టి కులాన్ని వెనుకబడిన తరగతిగాపరిగణించవచ్చును. వెనుకబడిన తరగతి అనేది ఒక కులం అని కాదుకాని అది వెనుకబడిన తరగతిని సూచించడానికి మరోపేరు లేదా సూక్ష్మంగా చెప్పుకోవడానికి వీలైన పేరు మాత్రమే.

15 (1) అధికరణం క్రింద దేనినైతే వెనుకబడిన తనంగా పరిగణిస్తారో దానినే 16 (4)వ అధికరణానికి కూడా వర్తింపజేయవచ్చును. అయితే 16 (4)వ అధికరణం క్రింద రిజర్వేషన్లను జేసేటప్పుడు ప్రభుత్వోద్యోగాలలో తగినంత ప్రాతినిధ్యం ఉన్నదా అనే విషయాన్ని ముఖ్యంగా దృష్టిలో ఉంచుకోవాలి.

ఈ క్లాజు క్రింద, ఒక వర్గం వారి సామాజిక, విద్యాపరమైన వెనుకబడిన తనాన్ని వెనుకబడిన తనంగా లెక్కలోకి తీసుకోవలసి ఉంటుంది, దారిద్ర్యానికి, సామాజిక, విద్యాపరమైన వెనుకబడిన తనానికి పరస్పరం ఒక దానితో మరొక దానికి సంబంధం ఉన్నప్పటికీ, అవి పరస్పరం ఒకదానికి మరొకటి దోహదం చేస్తున్నప్పటికీ వెనుకబడినతనానికిఒక్క దారిద్ర్యాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకోలేం.

ఒక వర్గాన్ని వెనుకబడినవారిగా నిర్ధారించడానికి ఆవర్గం బహిరంగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు ఎంత వెనుకబడి ఉన్నాయో అంతే వెనుకబడి ఉండాలని లేదు. ఇలా పోల్చి చూస్తే పరీక్ష కేవలం ఒకమార్గదర్శక సూత్రం మాత్రమే వెనుకబడినతనాన్ని నిర్ధారించడానికి మిగతా పరీక్ష లన్నిటినీ పదిలిచేసి దీని నొక్కదానినే అచ్చిరంగా పాటించాలనిలేదు.

కొన్ని వర్గాలను వెనుకబడిన తరగతులుగా నిర్ణయించడంలోని అంతిమ లక్ష్యం రాజ్యాంగం పీఠిక. 15-16 అధికరణాలలో పొందు పరచిన విధంగా అందరికీ సమానావకాశాలు. సమాన ప్రతిపత్తిని కలిగించాలనే సూత్రాన్ని అవరణలో పెట్టడమే.

సమాజంలో అభివృద్ధి చెందిన ఇతర వర్గాలతో పోల్చదగినట్లుగా ఒక వర్గం అభివృద్ధి చెందగానే ఆ వర్గాన్ని వెనుకబడిన తరగతుల జాబితా నుండి తొలగించాలి. అది ప్రజలకే కాకుండా

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

ప్రకటన

రాష్ట్రంలో (1) పోలీసుశాఖయందు 4 వేల పోలీసు కానిస్టేబుల్స్, 7 వందల సబ్ ఇన్‌స్పెక్టర్లు, 2 వేలదల ద్రయివర్లు ఉద్యోగాలు ఖాళీలున్నాయి. (జూలై 26 ఈనాడు పేపరు చూడగలరు) ఇందుకు అనుభవజ్ఞులైన రిటైర్డు పోలీసు ఆఫీసర్లచే శిక్షణ ఇవ్వబడును. (2) బీడబ్ల్యు ట్రయినింగ్, బి.కె.వి. ఎంట్రెన్సుటెస్టులకు– (3) డ్రాయింగు, ఆర్గిక్చర్, టైలరింగ్ మొదలైన టెక్నికల్ కోర్సులకు– 100% గ్యారంటీ ఇవ్వగల మిక్కిలి అనుభవమున్న స్టాఫ్‌చే శిక్షణ, హాస్టలు వసతులు, అనేక రాయితీలు కలవు. 20–9–86 వరకు దిగువ సెంటర్లలో చేరితై నా రు. 6/– M.O. చేసి, వివరాలుపొంది శిక్షణలో చేరవచ్చు.

శ్రీ రాఘవ ఎడ్యుకేషనల్ సెంటరు (Regd.)
బట్టిప్రోలు–522 256, గుంటూరు జిల్లా (లేక)
మూర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ కాలేజి
6/18, బ్రాడిపేట, గుంటూరు–2, ఎ.పి.

ఫోన్: 45229

శ్రీ వెంకట రెడ్డి
సభ్యమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్ హైదరాబాదు

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ మెమో. నెం. 961/టి జి పి–II/86 తేది: 29–8–86

సవరణ

1894 సం. భూ సంపాదన చట్టము సెక్షన్ 1 మరియు సవరించబడిన 1923 సం. 38 వ భూ సంపాదన చట్టము ననుసరించి ప్రభుత్వము వారిచే ఆమోదింపబడిన జి. వో. ఆర్. టి. నెం. 475/I&P (P W) Dept తేది 27–3–81 మరియు గవర్నమెంటు మెమో నెం. 701/LAR-I(2)/81-1 తేది. 27–3–81 మరియు అసాధారణ రాజపత్రము నెం. 208 వాల్యూం 2 పేజి నెం. 36, 38, 42, 44 ప్రకటింపబడిన సోమశిల ప్రాజెక్టు క్రింద మునకకు గురియగు కట్టడము కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలో చేరిన మాధవరం గ్రామము రీ నెం. 13 కు ఈ క్రింది చూపబడిన సవరణను ప్రతిపాదించడమైనది.

గ్రామము : మాధవరం — రీ నెం. 13 (కట్టడములు)

కొరకు								చదువుము							
గెజిట్ పద్దు నెం.	సర్వే నెం.	ఇంటి నెం.	తలుపు నెం.	ఇంటి యజమాని పేరు	కట్టడం పేరు	విస్తీర్ణం	ప్రహరీగోడ పొడవు	గెజిట్ పద్దు నెం.	సర్వే నెం.	ఇంటి నెం.	తలుపు నెం.	ఇంటి యజమాని పేరు	కట్టడం పేరు	విస్తీర్ణం	ప్రహరీ గోడ పొడవు
4	126	147/B	–	చిందుకూరి పుల్లిభొట్లనరావు	–	–	–	4	126	147/B	–	చిందుకూరి పుల్లిభొట్లనరావు	M.Tiled	21.15	–
31	101	172	2.80	కాపుల కుబ్బమ్మ w/o సుబ్బరాయుడు	M.Tiled	–	–	31	101	172	–	కాపుల కుబ్బమ్మ w/o సుబ్బరాయుడు	–	28.56	–

తెలుగు పమాదారం Ro. No. 2852/Adl/C2/86

(సం) యం. సూర్యనారాయణమూర్తి,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ మెమో నెం. 30.962/టి జి పి II/86–1 తేది 29-8-86

ప్రచురణ

1894 వ సంవత్సరం భూ సంపాదన చట్టము సెక్షన్ 1 మరియు సవరించబడిన 1923 వ సంవత్సరం 38 వ ప్రభుత్వము వారిచే ఆమోదింపబడిన జి. వో. ఆర్. టి. నెం. 629 తేది 2–4–81 మరియు అసాధారణ రాజపత్రం గవర్నమెంటు మెమో నెం. 776 తేది 2–4–81 నెం. 182 తేది 18–4–81 వాల్యూమ్ 3 పేజి నెం. 13 నుండి 19 లో ప్రకటింపబడిన సోమశిల ప్రాజెక్టు క్రింద మునకకు గురియగు కట్టడములు, కడప జిల్లా ఒంటిమిట్ట మండలము, మాధవరం గ్రామము రీ నెంబరు 3 కు ఈ క్రింద చూపబడిన సవరణను ప్రతిపాదించడమైనది.

గ్రామము : మాధవరం — కట్టడములు రీ నెంబరు 3

కడప నెంబరు	సర్వే నెంబరు	ఇంటి నెంబరు	తలుపు నెంబరు	ఇంటి యజమాని పేరు	కట్టడము	విస్తీర్ణం	పొడవు	ఎత్తు	విస్తీర్ణం
				సవరణలు					
56	11	51	–	విరూరి వెంకటస్వామి s/o సుబ్బయ్య	వంటిది	10.70	–	–	–
				సవరణ తరువాత					
56	11	53	–	విరూరి వెంకటస్వామి s/o సుబ్బయ్య	వంటిది	1270	–	–	–

తెలుగు పమాదారం : Ro. No. 2852/Adl/C2/86.

(సం) యం. సూర్యనారాయణమూర్తి,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ మెమో నెం. 30. 963/టి జి పి–II/86-1 తేది 30-8-86

సవరణ

1894 వ సంవత్సరము భూ సంపాదన చట్టము సెక్షన్ 1 మరియు సవరించబడిన 1923 సంవత్సరము 38 వ భూ సంపాదన చట్టము ననుసరించి ప్రభుత్వము వారిచే ఆమోదింపబడిన గవర్నమెంటు జి. వో. ఆర్. టి. నెం. 641 తేది 6–4–81 మరియు గవర్నమెంటు మెమో నెం. 877/ఎల్.ఎ.ఆర్–1–(2)81–1 తేది 6–4–81 మరియు రాజపత్రము నెం. 12 వాల్యూం 2 పార్టు 1 ఎక్స్ట్రా అర్డినరి పేజి 54–60 తేది 29–4–81 లో ప్రకటింపబడిన సోమశిల ప్రాజెక్టు క్రింద మునకకు గురియగు కట్టడములు – కడప జిల్లా, ఒంటిమిట్ట మండలములో చేరిన మాధవరం గ్రామ రీ నెం. 12 నకు యీ క్రింద చూపబడిన సవరణలు ప్రతిపాదించడమైనది.

గ్రామము : మాధవరం – రీ నెం. 12

కొరకు (సవరణకు ముందు)										చదువుము (సవరణ తర్వాత)									
కడప నెం.	సర్వే నెం.	ఇంటి నెం.	రోడు నెం.	ఇంటి యజమాని పేరు తండ్రి లేక భర్త పేరు	కట్టడము యొక్క వివరము	విస్తీర్ణం చ.మీ.	ప్రహరీ గోడ పొడవు	ఎత్తు	విస్తీర్ణం	కడప నెం.	సర్వే నెం.	ఇంటి నెం.	రోడు నెం.	ఇంటి యజమాని పేరు తండ్రి లేక భర్త పేరు	కట్టడము యొక్క వివరము	విస్తీర్ణం చ.మీ.	ప్రహరీ గోడ పొడవు	ఎత్తు	విస్తీర్ణం
6	131/B	80	–	శ్రీరామస్వామి దేవాలయం తెంకుటిల్లు	మంగళూరు	47.10	4.8	1.9	13.49	6	131/B	80	–	శ్రీరామస్వామి దేవాలయం తెంకుటిల్లు వెంకటరమణ s/o రామయ్య	మంగళూరు	47.10	4.8	1.9	13.4
							4.9	1.2									4.9	1.2	
7	131/B	81	–	శ్రీరామస్వామి దేవాలయం తప్పు	శంకుతేలు	81.40	0.8			7	131/B	81	–	శ్రీరామస్వామి దేవాలయం తప్పు శంబారావు s/o రామయ్య	శంకుతేలు	81.40	4.8	0.8	8.44

తెలుగు పమాదారం Ro. No. 2852/Adl/C2/86

(సం) యం. సూర్యనారాయణమూర్తి,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

కమీషనర్, పరిశ్రమల శాఖ,
హైదరాబాదు

విద్యావంతులైన నిరుద్యోగులకు నూతన
స్వయం ఉపాధి పథకము

గ్రామోదయ పథకము

1986–87వ సంవత్సరమునకు అన్ని జిల్లా పరిశ్రమల కేంద్రముల జనరల్ మేనేజర్లు (హైదరాబాదు జిల్లా మినహా) జూన్/జూలై మాసములలో విద్యావంతులైన నిరుద్యోగులకు నూతన స్వయంఉపాధిపథకము (గ్రామోదయ) క్రింద దరఖాస్తులు కోరడమైనది. కార్మిక ప్రభుత్వము వాడ్డాపై పథకముక్రింద నిర్ణయించిన ప్రాథమిక అర్హతలలో కొన్ని మార్పులు చేయడమైనది. ఈ మార్పుల దృష్ట్యా ప్రస్తుతము అర్హతగల అభ్యర్థులు, లోగడ జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రం వారి వద్దనుండి దరఖాస్తు పొందుకొనని అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడు చున్నవి. లోగడ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మరలా అప్లయి చేయవలసిన అవసరము లేదు. మార్పు చేయబడిన ప్రమాణములను క్రింద పొందుపర్చడమైనది.

మొత్తము పథకము యొక్క పెట్టుబడి వ్యాపార నిర్వహణ ధనములో సహా రు. పరిశ్రమ అయితే 35,000/– సర్వీసింగ్ యూనిట్లకు రు. 25,000 వ్యాపార నిర్వహణమునకు 15,000/–, మించకూడదు. ఎలాంటి పెట్టుబడి జామీను లేకుండా బ్యాంకులనుండి రుణము మంజూరు చేయబడును. బ్యాంకులు రుణ సహాయము ఇచ్చిన తర్వాత, రుణ సహాయ మొత్తములో 25 శాతం కేంద్రప్రభుత్వ సబ్సిడి అభ్యర్థుల పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేయబడును.

ఈ పథకము కనీసము మెట్రిక్యులేషన్ లేదా వదవతరగతిలోగాని. అపైన గాని ఉత్తీర్ణులై ఉండి 18 నుండి 35 సంవత్సరముల లోపు వయస్సుగల వారికి మరియు కొంతపెట్టుబడి పెట్టలేని వారికి వర్తించును. ప్రస్తుతము మార్పు చేయబడిన శ్రమామణముల ప్రకారం ఐ.టి.ఐ. సాంకేతిక పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు పరిశ్రమ లేక సర్వీసింగ్ యూనిట్ నెలకొల్పుటకు మాత్రమే అర్హులు. స్త్రీలకు, సాంకేతిక పరిశ్రమల రంగాలలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. షెడ్యూల్డు కులములు మరియు తెగలవారికి మొత్తము మంజూరు చేయబడిన పథకములలో కనీసం 30 శాతం ప్రత్యేకించబడినవి. అభ్యర్థియొక్క కుటుంబ ఆదాయము (తల్లి దండ్రులు, అన్నదమ్ములు, అక్కచెల్లెండ్ర ఆదాయములతో సహా) మరియు అన్ని విధములైన ఆధారములద్వారా అనగా వేతనము, వ్యవసాయము, కుటుంబ వ్యాపారము, వంశపారంపర్యముగా సంక్రమించిన ఆస్తులనుండి సంవత్సరమునకు రు. 10,000/–లకు మించరాదు.

రాష్ట్రంలోని జిల్లా పరిశ్రమల కేంద్రాలు ఈపథకాన్ని నిర్వహించుట కనుక పైఅర్హతలున్న అభ్యర్థులు తెల్లకాగితముపై, క్రింద తెలుపబడిన వివరాలతో సంబంధిత జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమలవారికి 30–9–1986 తేదీలోగా భేదుపట్లుగా తమ దరఖాస్తులను పంపకొనదగినది.
(వివరము, అందులోని అందరి సంవత్సరాదాయము లెక్కలొనికి తీసుకోవలెను)

నమూనా దరఖాస్తు పారము

1) అభ్యర్థి పేరు :
2) తండ్రి లేక భర్త పేరు :
3) స్వంత గ్రామము, మండలము మరియు తాలూకా :
4) కులము/వర్గము. షె.కు/షె.తె/ఇ.బి.సి/ పేనుకబడిన తరగతులు ఇతరులు) (దీనికి తగిన నకలు కాపి జతపరచ వలెను)
5) ప్రస్తుతము అర్థికి సంవత్సరాదాయము మరియు కుటుంబ సభ్యుల అదాయ వివరములు. (ఒకే కుటుంబములో కలిసియుండు వారందరిని లెక్కించవలెను. అందులోని అందరి సంవత్సరాదాయము లెక్కలోనికి తీసుకోవలెను)

పేరు వయస్సు అభ్యర్థికి సంవత్సరాదాయము వ్యవసాయ కూలీఉద్యోగ రీత్యా ఏవిధమైన వ్యసాయము వలన వలససంవత్సరాదాయము బందుత్వము. కౌలు వలన. ఆదాయము ఇతరుల భూమి వల్ల

1	2	3	4	5	6
స్వశక్తి	మీదసంవత్సర అదాయము	ఇతరవనరులవలన	సంవత్సరాదాయము	మొత్తము అదాయము	కులవృత్తి
7		8	9	10	

6) నిరాస్తులపై అర్థి సంవత్సరాదాయము (మరియు అతని కుటుంబ సభ్యుల ప్రతి ఒక్కరి సంవత్సరాదాయము)

పేరు	వయస్సు	అభ్యర్థికి ఏవిధమైన బందుత్వము	తరి/మెట్ట భూములు విస్తీర్ణము	కౌలుతీసుకున్న తరి లేక మెట్ట భూములు
1	2	3	4	5
స్వంతగృహముల వివరములు మరియు విలువ		స్వంతఇండ్ల స్థలము విలువ	ఇంకా చేరేవేదైనా స్థిరాస్తులున్నవా?	మొత్తము విలువ స్థిరాస్తులనుండి
6		7	8	9

(పై అదాయమునకు ధృవీకరణసంబంధిత రెవెన్యూ మండలాధికారి సర్టిఫికెట్ జతపరచవలెను.)

7) విద్యార్హతలు :
   ఎ) సాంకేతిక/వృత్తిపరమైన,
   బి) పూర్వానుభవము/ప్రస్తుత అనుభవము
   సి) ఎందులోనైనా శిక్షణ పొందినారా ?
8) ప్రభుత్వసంస్థనుండిగాని, ప్రైవేట్ సంస్థలనుండిగాని రుణముతీసుకున్న వాటి వివరములు :
   ఎ) మొత్తము :
   బి) రుణసహాయము పొందిన తేదీ :
   సి) అప్పుదేనికొరకు తీసుకున్నారు :
   డి) చెల్లించవలసిన మొత్తం రుణము (మీరు ఈదరఖాస్తు చేస్తున్నవారికి)
9) మీరు నిర్వహించదలచిన పథకము పరిశ్రమ/సర్వీసింగ్/వ్యాపారం
10) మొత్తము పథకమునకు కావలసిన పెట్టుబడి :
11) మీపథకమునకు సహాయపడు సమీప బ్యాంకు పేరు :
12) ఇతర వివరములు :

స్థలము :
తేదీ : అభ్యర్థి సంతకము

జాగ్రత్తలు

పై దరఖాస్తులో తెలిపిన వివరములన్నియు సత్యములనియు వాటిలో ఏమైన తప్పని రుజువు అయిన ఎడల నేను చట్టప్రకారము శిక్షింపబడుదుననియు మరియు దరఖాస్తులో నేను అందించిన అన్ని వివరములకు కట్టుబడియుండు ననియు ఇందుమూలముగా ధృవపరచు చున్నాము.

అభ్యర్థి సంతకము

గమనిక : అసంపూర్తి మరియు గడువు తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు తిరస్కరించ బడును.
తేదీ : 2–9–1986.

కమీషనర్
పరిశ్రమలశాఖ, హైదరాబాదు.

తెలుగు పమాదారం
Ro No. 2863/ Ad 1/C2/86.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ మెమో నెం. 967/టిఐడి–II/86–1
తేది. 30–8–86

సవరణ ప్రతిపాదన

సవరించబడిన 1894 వ సంవత్సరము భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద మరియు సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సోమశిల ప్రాజెక్టు క్రింద మలినేని పట్నం రీ నెం. 3 (సప్లిమెంటరీ) మునక భూములకు సంబంధించి, జి. వో. ఆర్. టి. నెం. 628 ఇ. & పి. ప్రాజెక్టుల విభాగము డిపార్టుమెంటు తేది. 12–3–82 మరియు గవర్నమెంటు మెమో, నెం. 355 యస్. యస్. పి–82/1 తేది. 12–3–82లో ఆమోదించి తేది. 24–8–82న గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రము ప్రత్యేకసంచిక మొదటి భాగము నెం. 284, వాల్యూము–2, పేజీలు 87 నుండి 93 వరకు ప్రచురించబడిన డ్రాఫ్టు నోటిఫికేషను మరియు డ్రాఫ్టు డిక్లరేషనుకు యీక్రింది షెడ్యూలులో తనపరచిన సవరణలు జారీ చేయడమైనది.

షెడ్యూలు

జిల్లా : కడప — మండలము : అట్లూరు
గ్రామము : మలినేని పట్నం — రీ నెం : 3 (సప్లిమెంటరీ)

బదులు			చదువుము		
సర్వే నెం.	విస్తీర్ణము	తరగతి	సర్వే నెం.	విస్తీర్ణము	తరగతి
620	0–52	న.తరి	620	0–52	ఇ. పుంజి

(సం) యం. సూర్యనారాయణ మూర్తి,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

తెలుగు పమాదారం RO No. 2852/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సవరణ ప్రతిపాదన

ప్రభుత్వ మెమో నెం. 965/టిజిపి–II/86–1
తేది, 29–8–86

సవరించబడిన 1894వ సంవత్సరము భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద మరియు సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సోమశిల ప్రాజెక్టు క్రింద మలినేని పట్నం రీ నెం. 4 మునక భూములకు సంబంధించి జి. వో. ఆర్. టి. నెం. 1782 ఇ & పి. ప్రాజెక్టుల విభాగము డిపార్టుమెంటు తేది, 13–10–80లోను గవర్నమెంటు మెమో నెం. 3153 యల్. ఎ. ఆర్–1 (2)/80–1 తేది, 13–10–80 లోను ఆమోదించి తేది. 8–1–81న గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రము ప్రత్యేకసంచిక మొదటి భాగము నెం. 3 పేజీలు 36 నుండి 62 వరకు ప్రచురించబడిన డ్రాఫ్టు నోటిఫికేషను మరియు డ్రాఫ్టు డిక్లరేషనుకు యీక్రింది షెడ్యూలులో తనపరచిన సవరణలు జారీ చేయడమైనది.

షెడ్యూలు.

జిల్లా, కడప. — గ్రామము, మలినేనిపట్నం.
మండలము, అట్లూరు. — రీ నెం. IV

బదులు			చదువుము		
సర్వే నెం.	విస్తీర్ణం	తరగతి	సర్వేనెం.	విస్తీర్ణము	తరగతి
504/2	0–46	సర్కారు పుంజి	504/2	0–46	సర్కారు పాదుపు పుంజి
670/5	0–22	సర్కారు పుంజి	670/5	0–22	సర్కారు పాదుదల పుంజి
672/1	0–09	సర్కారు పాడు దల పుంజి	672/1	0–09	సర్కారు పుంజి
672/1	0–09	సర్కారు పాడు దల పుంజి	672/1	0–09	సర్కారు పుంజి

(సం) యం. సూర్యనారాయణమూర్తి
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

తెలుగు పమాదారం Ro. No. 2852/Ad 1/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ మెమో నెం. 966/టిఐడి–II/86–1
తేది. 30–8–86

సవరణ ప్రతిపాదన

సవరించబడిన 1894 వ సంవత్సరము భూసేకరణ చట్టము సెక్షను 4 (1) క్రింద మరియు సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సోమశిల ప్రాజెక్టు క్రింద మలినేని పట్నం రీ నెం. 3 మునక భూములకు సంబంధించి జి. వో. ఆర్. టి. నెం. 1804 ఇరిగేషన్ & పవర్ ప్రాజెక్టు విభాగము డిపార్టుమెంటు తేది. 17–10–80 మరియు గవర్నమెంటు మెమో నెం. 3228 యల్. ఎ. ఆర్. 1 (2) 80–1 తేది. 17–10–80లో ఆమోదించి తేది 5–1–81 గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాజపత్రము ప్రత్యేక సంచిక మొదటి భాగము వాల్యూము–3 పేజీలు 20 నుండి 37 వరకు ప్రచురించబడిన డ్రాఫ్టు నోటిఫికేషను మరియు డ్రాఫ్టు డిక్లరేషనుకు యీక్రింది షెడ్యూలులో తనపరచిన సవరణలు జారీ చేయడమైనది.

షెడ్యూలు.

జిల్లా, కడప. — మండలము, అట్లూరు
గ్రామము, మలినేనిపట్నం — రీ నెం. III

బదులు			చదువుము		
సర్వే నెం.	విస్తీర్ణం	తరగతి	సర్వేనెం.	విస్తీర్ణము	తరగతి
611	0–60	సర్కారు పుంజి	611	0–60	ఇనాముపాదుదల పుంజి
524/3	0–05	సర్కారు పుంజి	524/	30–05	పాదుదల పుంజి
621/2	0–11	సర్కారు పుంజి	621/2	0–11	పాదుదల పుంజి
628/7	0–08	సర్కారు పాడు దల పుంజి	628/7	0–08	పాదుదల పుంజి
634	0–20	సర్కారు పాడు దల పుంజి	634	0–20	సర్కారు పుంజి
637/1	1–01	సర్కారు పాడు దల పుంజి	637/1	1–01	సర్కారు పుంజి
637/2	0–56	సర్కారు పాడు దల పుంజి	637/2	0–56	సర్కారు పుంజి
638/1	0–26	సర్కారు పాడు దల పుంజి	638/1	0–26	సర్కారు పుంజి
638/2	0–19	సర్కారు పాడు దల పుంజి	638/2	0–19	సర్కారు పుంజి
638/3	0–37	సర్కారు పాడు దల పుంజి	638/3	0–37	సర్కారు పుంజి
638/4	0–20	సర్కారు పాడు దల పుంజి	638/4	0–20	సర్కారు పుంజి
638/5	0–41	సర్కారు పాడు దల పుంజి	638/5	0–41	సర్కారు పుంజి
639/1	0–26	సర్కారు పాడు దల పుంజి	639/1	0–26	సర్కారు పుంజి
639/2	0.62	సర్కారు పాడు దల పుంజి	639/2	0–62	సర్కారు పుంజి
639/3	0–36	సర్కారు పాడు దల పుంజి	639/3	0–36	సర్కారు పుంజి

పం. యం. సూర్యనారాయణ,
ప్రభుత్వ సహాయ కార్యదర్శి.

తెలుగు పమాదారం Ro. No. 2852/Adl/C2/86

కరకరలాడేవి, రుచికరమైనవి, అందరికీ నచ్చేవి!



హారో గ్లూకోజ్ బిస్కట్లు మీరు మెచ్చే రుచితో నిండినవి. పాలలోని స్వచ్ఛతతో చక్కటి పోషక విలువలతో కూడినవి. ఎప్పుడూ రుచిగా. కరకరలాడేలా వుండేటట్లు ప్యాక్ చేయబడ్డవి. ఒకసారి రుచి చూశారంటే మళ్లీ మళ్లీ అవేకావాలనిపించేవి!

PARO®
Glucose
MILK BISCUITS

ISI

ఎంత బలవర్ధకమో అంత రుచికరం కూడా

AKSHARA 299-86 AI

58 మంది ఉపాధ్యాయులకు సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 5

భావి భవిష్యత్తును తీర్చిదిద్దే ఆదర్శ ప్రాయులైన భావిపౌరులను తయారు చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.రామారావు ఆహూతా ప్రశంసించారు.

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యాశాఖ ఏర్పాటుచేసిన గురుపూజోత్సవంలో ముఖ్యమంత్రి శుక్రవారం ప్రసంగిస్తూ సమాజంలో గురువుకు అతీతమైన స్థానం మరొకరికి లేదని ఆయనఅన్నారు.

కె.శే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినాన్ని గురుపూజోత్సవంగా జరుపుకోవడం సముచితమని శ్రీ రామారావు అంటూ. శ్రీ రాధాకృష్ణ ఉపాధ్యాయులకు గౌరవాన్ని, కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు.

